# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 86 | పేజీలు: 4 | వెల: రూ.4/- | సోమవారం 24 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## రోదసిలో ఏఐ డాటా సెంటర్లు

న్యూఢిల్లీ, నవంబర్ 23 (నమస్తే ఉదయం)

టెక్ దిగ్గజ సంస్థల పోటీ అత్యాధునిక కృత్రిమ మేధ (ఏఐ) మోడల్స్‌ను భూమిపై నిర్వహించడం మోయలేని భారంగా మారుతుండటంతో గూగుల్, ఎన్‌విడియా, అమెజాన్, స్పేస్‌ఎక్స్ వంటి బిగ్ టెక్ కంపెనీలు అంతరిక్షంవైపు చూస్తున్నాయి. విద్యుత్తు ఖర్చులు ఆకాశాన్ని తాకుతుండటం, అత్యధిక పనితీరును ప్రదర్శించే జీపీయూలు విడుదల చేసే ఉష్ణాన్ని కూలింగ్ సిస్టమ్స్ తట్టుకోలేక పోతుండటం వల్ల ఏఐ కంప్యూట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కక్ష్యలోకి తరలిస్తే బాగుంటుందని ఈ కంపెనీలు భావిస్తున్నాయి.



## పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత

# సత్యసాయి ట్రస్టుదే

## సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి

### పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

### హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

### తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన




హైదరాబాద్, నవంబర్ 23 (నమస్తే ఉదయం)

'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు. పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు.

## చండీగఢ్ బిల్లుపై వివాదం

### తుది నిర్ణయం తీసుకోలేదన్న కేంద్రం





న్యూఢిల్లీ, నవంబర్ 23 (నమస్తే ఉదయం)

కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌ను రాష్ట్రపతి ప్రత్యక్ష నియంత్రణలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ పాలన కింద ఉన్న చండీగఢ్‌ను రాజ్యాంగంలోని ఆర్టికల్ 240 కిందకు తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించింది. ఈ మేరకు రాజ్యాంగ సవరణకు సంబంధించిన చండీగఢ్ బిల్లును పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. కాగా, పంజాబ్‌లోని అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) నేతలు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. పంజాబ్, హర్యానాకు ఉమ్మడి రాజధానిగా ఉన్న చండీగఢ్ కేవలం పంజాబ్‌కే చెందుతుందని అన్నారు. పంజాబ్ నుంచి

..మిగతా 2లో

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్, నవంబర్ 23 (నమస్తే ఉదయం)

త్వరలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్‌ను పూర్తిస్థాయి అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాల్సిందిగా ఆయన అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ పేర్కొన్న ముఖ్య విషయాలు.. సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార సంస్థలు, టెక్ కంపెనీలు, ఇన్వెస్టర్లు హాజరయ్యే అవకాశం ఉంది. పలు దేశాల అంబాసిడర్లు కూడా పాల్గొననున్నారు. విదేశీ ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రొఫెషనల్‌గా ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. పాస్‌లతో ఉన్న అధికారులకు మాత్రమే ఎంట్రీ ఇవ్వాలి. సమ్మిట్‌కు సంబంధం లేని వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని ఆయన స్పష్టం చేశారు. శాఖల వారీగా పకడ్బందీగా ఎంట్రీ సిస్టమ్ అమలు చేయాలని సూచించారు. సమ్మిట్ ప్రాంగణం, రూట్ మ్యాప్‌లపై పోలీస్‌లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. పార్కింగ్ సౌకర్యాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకూడదని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.



## ఐదుగురు ఎమ్మెల్యేలకు

# డీసీసీ పీఠాలు

### ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ నగరాలకు తొలిసారిగా డీసీసీ అధ్యక్షులు

### పెండింగ్‌లో సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల పదవులు

### 36 మంది డీసీసీ అధ్యక్షులను ప్రకటించిన కాంగ్రెస్.. బడుగువర్గాలకు పెద్దపీట



న్యూఢిల్లీ, నవంబర్ 23 (నమస్తే ఉదయం)

బడుగువర్గాలకు పెద్దపీట వేస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ)లకు కొత్త అధ్యక్షులను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. మొత్తం 36 మంది డీసీసీ అధ్యక్షుల పేర్లను ప్రకటించగా... వీరిలో ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక కార్పొరేషన్ ఛైర్మన్ ఉన్నారు. గతానికి భిన్నంగా ఈసారి ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ నగరాలకు తొలిసారిగా డీసీసీ అధ్యక్షులను నియమించారు. ఖమ్మం డీసీసీకి దీపక్ చౌదరిని, కరీంనగర్‌కు అంజన్‌కుమార్‌ను, నిజామాబాద్‌కు బొబ్బిలి రామకృష్ణలను పార్టీ నియమించింది. ఈ మూడు జిల్లాల్లోని మిగతా ప్రాంతాలకు ఒక్కో డీసీసీ అధ్యక్షుడిని ఎంపిక చేశారు. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎవర్నీ నియమించకుండా

..మిగతా 2లో

## భారత్ ఒక హిందూ దేశం

### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

### దండయాత్రల రోజులు పోయాయి, రామాలయంపై జెండా ఎగిరిందన్న భగవత్

### భౌతిక సంపద పెరిగినా సమాజంలో నైతికత లోపించిందని వ్యాఖ్యలు


### సమస్యలకు భగవద్గీతలోనే పరిష్కారం ఉందన్న ఆర్ఎస్ఎస్ చీఫ్

### లక్నోలో జరిగిన కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరు

న్యూఢిల్లీ, నవంబర్ 23 (నమస్తే ఉదయం)

భారత్ ఒక హిందూ సమాజమని, ఇది ఒక హిందూ దేశమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆదివారం లక్నోలో జరిగిన 'దివ్య గీతా ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ.. భగవద్గీత బోధనలు ప్రతీ యుగానికి, ప్రతీ పరిస్థితికి మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. "ప్రస్తుతం సమాజంలో భౌతిక సంపద

..మిగతా 2లో





## స్పీకర్‌కు దానం నాగేందర్ లేఖ!

### మరికొంత సమయం కావాలి

హైదరాబాద్, నవంబర్ 23 (నమస్తే ఉదయం)

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ జారీ చేసిన నోటీసులపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. ఈ మేరకు స్పీకర్‌కు లేఖ రాశారు. వివరణకు ఇచ్చేందుకు తనకు మరికొంత సమయం కావాలని ఆయన లేఖలో కోరారు. స్పీకర్ ఇచ్చిన గడువు ముగియడంతో ఆదివారం మరో సారి లేఖ రాశారు. ఇప్పటికే స్పీకర్ రెండుసార్లు దానంకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. వాస్తవానికి, పార్టీ ఫిరాయింపులకు పాల్పడినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పది ఎమ్మెల్యేల్లో ఎనిమిది మంది విచారణ ముగిసింది. రెండోసారి దానం

..మిగతా 2లో

# దాతృత్వం చాటుకున్న టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

## గ్రామాభివృద్ధికి 11 ఎకరాల భూమి విరాళం

**హైదరాబాద్, నవంబర్ 23 (నమస్తే ఉదయం)**



తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గొప్ప మనస్సు చాటుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం తన 11 ఎకరాల సొంత భూమిని విరాళంగా ఇచ్చారు. నిజామాబాద్ జిల్లాలోని తన స్వగ్రామం రహత్ నగర్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు పది ఎకరాలు, సబ్ స్టేషన్ కోసం ఎకరా తన స్వంత భూమిని విరాళంగా ఇచ్చి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ క్రమంలోనే టెంపుల్ కారిడార్ ను తన గ్రామం మీదుగా మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు మహేష్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం స్వగ్రామమైన రహత్‌నగర్ లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. భారీ గజమాలతో గ్రామ ప్రజలు టీపీసీసీ చీఫ్‌ను సత్కరించారు. గ్రామంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ. 50 లక్షలతో నిర్మిస్తున్న దుర్గాదేవి నూతన ఆలయ భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో తన తండ్రి బొమ్మ గంగాధర్ గౌడ్ గ్రామంలో దుర్గాదేవి ఆలయాన్ని నిర్మించిన విషయాన్ని స్మరించుకున్నారు. అనంతరం ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్నారు మహేష్ కుమార్ గౌడ్. ధర్మపురి నుంచి తన స్వగ్రామం రహత్ నగర్ మీదుగా బాసర వరకు టెంపుల్ కారిడార్ కోసం తాను చేసిన ప్రతిపాదనలకు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోడ్ ధర్మపురి, కొండగట్టు, వేములవాడ, లింబద్రిగుట్ట మీదుగా బాసర కి వెళ్తుంది. అయితే తన గ్రామం రహత్ నగర్ మీదుగా రోడ్ మంజూరు కావడానికి తాను చేసిన కృషి ఫలించడం చాలా ఆనందంగా ఉన్నదని ఆయన అన్నారు. ఈ టెంపుల్ కారిడార్ రోడ్డు నిర్మాణానికి 380 కోట్ల రూపాయలతో రోడ్ నిర్మాణం పూర్తయితే చాలా అభివృద్ధి జరుగుతుందని పీసీపీ చీఫ్ అన్నారు. బాల్యం తీపి గుర్తులను ఎప్పటికీ మరిచిపోలేనని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.తల్లిదండ్రులు చేసిన సేవల వల్లే నేను ఈ స్థాయికి వచ్చానని, పీసీసీ అధ్యక్షుడిని అవుతానని ఊహించలేదన్నారు. గ్రామంతో ఉన్న అనుబంధం చివరి శ్వాస వరకు కొనసాగుతుందన్నారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పీసీసీ చీఫ్ హామీ ఇచ్చారు. గ్రామానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉన్నత విద్య సౌకర్యాలు లభిస్తాయన్నారు. గ్రామ అభివృద్ధి చేయడం బాధ్యతగా భావిస్తున్నని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.



సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కమాండెంట్ రామక్రిష్ణ. సిబ్బంది

## సత్యసాయి సేవాసందేశాలు నేటి తరానికి ఆదర్శనీయం

**8వ బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణ**

శేరిలింగంపల్లి : నవంబరు 23, (నమస్తే ఉదయం) భగవాన్ సత్యసాయి సేవలు, సందేశాలు నేటి తరానికి ఆదర్శనీయమని కొండాపూర్ 8వ బెటాలియన్ కమాండెంట్ ఎం. రామకృష్ణ అన్నారు. సత్యసాయి శత జయంతిని కొండాపూర్ 8 వ బెటాలియన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య సాయి చిత్రపటానికి కమాండెంట్ పూలమాల వేసి వినమ్రంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సాయి బాబా అందించిన సందేశం ఎంతో గొప్పవని ప్రతి ఒక్కరు ఆచరించి దగినవన కొనియాడారు. ప్రతి వారిని ప్రేమించండి... అర్హులైన వారికి సేవ చేయాలన్న బాబా ఉపదేశాన్ని జీవన విధానంగా మార్చుకుంటే సమాజం మరింత సుస్థిరంగా శాంతి యుతంగా మారుతుందని పేర్కొన్నారు. సత్య సాయి అందించిన సందేశాలు ప్రస్తుత సమాజాని ఎంతగానో ఉపయోగ పడతాయని రామకృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు ఎం. నాగ భూషణం, కే. వి రవిచంద్ ఎం. పార్ధ సారధి రెడ్డి డీ. సత్యనారాయణ అధికారులు, సిబ్బంది పాల్గొని జయంతి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించారు.

## భారత్ ఒక హిందూ దేశం

**మొదటి పేజీ తరువాయి...**

పెరుగుతున్నప్పటికీ, శాంతి, నైతికత, సంతృప్తి కొరవడుతున్నాయి. దీనికి పరిష్కారం మన సనాతన జీవన విలువలలోనే ఉంది," అని ఆయన అభిప్రాయ పడ్డారు. సమస్యల నుంచి పారిపోకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడు గీతలో బోధించారని గుర్తు చేశారు.భారతదేశ చరిత్రను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విశ్వగురువుగా వెలుగొందిన మన దేశంపై శతాబ్దాల పాటు దండయాత్రలు జరిగాయని, ఆలయాలను ధ్వంసం చేసి బలవంతపు మతమార్పిడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. "అయితే, ఆ దండయాత్రల రోజులు ఇప్పుడు పోయాయి. మనం అయోధ్య రామమందిరంపై కాషాయ పతాకాన్ని ఎగురవేశాం," అని ఆయన అన్నారు. ఎన్ని అణచివేతలు ఎదురైనా దేశ సాంస్కృతిక గుర్తింపు చెక్కుచెదరలేదని తెలిపారు. పౌరులందరూ ధర్మం, కర్తవ్యం, సేవ, త్యాగం వంటి విలువలను అలవరచుకోవాలని భగవత్ పిలుపునిచ్చారు. 1857 సిపాయిల తిరుగుబాటు అమరవీరులు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితకాలంలో విజయాన్ని చూడకపోయినా, వారి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కొనియాడారు.

## నేడు నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

**న్యూఢిల్లీ, నవంబర్ 23 (నమస్తే ఉదయం)**



భారత సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేయనున్నారు. నవంబరు 24వ తేదీన సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్నారు. 2027 ఫిబ్ర వరి 9 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగనున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టబోతున్న తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించబోతున్నారు.జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణా హిస్సార్ జిల్లాలో జన్మించారు. 1981లో డిగ్రీ పూర్తి చేశారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయా నంద్ యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్ర పట్టా పొందారు. అదే సంవత్సరం హిస్సార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా సాధన ప్రారంభించారు. 1985లో పంజాబ్ హరియాణా హైకోర్టుకు మారారు. 2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్ హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ హరియాణా అడ్వకేట్ జనరల్‌గా పని చేశారు. 2018 అక్టోబరు 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24వ తేదీన సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.రెండు దశాబ్దాలుగా వివిధ ధర్మాసనాల్లో పని చేసిన జస్టిస్ సూర్యకాంత్ పలు కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దుపై తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో ఆయన ఉన్నారు. దీంతోపాటు వాక్‌స్వాతంత్ర్యం, అవినీతి, బిహార్ ఓటర్ల జాబితా, పర్యావరణం, లింగసమానత్వం వంటి అంశాల్లో ఆయన కీలక తీర్పులను వెలువరించారు.

## చండీగఢ్ బిల్లుపై వివాదం

**మొదటి పేజీ తరువాయి...**



చండీగఢ్‌ను వేరు చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతున్నదని ఆ పార్టీల నేతలు ఆరోపించారు. మరోవైపు ఈ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. చండీగఢ్ బిల్లుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. 'కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌కు చట్టాలను సులభతరం చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. తుది నిర్ణయం తీసుకోలేదు. చండీగఢ్ పరిపాలన లేదా పంజాబ్ లేదా హర్యానాతో దాని సాంప్రదాయ సంబంధాల గురించి ఈ ప్రతిపాదనలో ఏమీ లేదు. అందరిని సంప్రదించిన తర్వాత చండీగఢ్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఏదైనా నిర్ణయం తీసుకుంటాం. రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చండీగఢ్ విషయంలో ఎలాంటి బిల్లును తీసుకురావాలని కేంద్రం యోచించడం లేదు' అని ఎక్స్‌లో పేర్కొంది.

## స్పీకర్‌కు దానం నాగేందర్ లేఖ!

**మొదటి పేజీ తరువాయి...**

నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేసిన ఆయన స్పందించలేదు. నోటీసుల గడువు ఆదివారంతో ముగియనున్నది. ఈ క్రమంలో దానం మరోసారి స్పీకర్‌కు లేఖ రాశారు. అంతకు ముందు శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. అంతకుముందు రెండు రోజులు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిసి వచ్చి.. ఆ తర్వాత శ్రీధర్‌బాబుతో సమావేశం కావడం చర్చనీయాంశంగా మారింది. అయితే, ఖైరాతాబాద్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఆయన.. సికింద్రాబాద్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడంతో ఆయనపై అనర్హత వేటు ఖాయమని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామాకు సిద్ధమయ్యారంటూ వార్తలు వచ్చాయి. సోమవారం రోజున రాజీనామాపై నిర్ణయం తీసుకుంటారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. తాజాగా మరోసారి ఆయన స్పీకర్‌ను గడువు కోరడం చర్చనీయాంశంగా మారింది. స్పీకర్ గడువు ఇస్తారా? లేదా? అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఇటీవల సుప్రీంకోర్టు పార్టీ ఫిరాయింపులపై నిర్ణయాన్ని నాలుగు వారాల్లోగా పూర్తి చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో స్పీకర్ దానం నాగేందర్‌కు సమయం ఇస్తారా ఇవ్వరా? అన్నది ఆసక్తికరంగా మారింది.

## ఐదుగురు ఎమ్మెల్యేలకు డీసీసీ పీఠాలు

**మొదటి పేజీ తరువాయి...**

పెండింగ్‌లో పెట్టారు.



**సామాజిక సమతౌల్యంతో...**

పదవుల భర్తీలో సామాజిక సమతౌల్యాన్ని పాటించడంతో పలువురు బడుగువర్గాల నేతలకు డీసీసీ పీఠాలు దక్కాయి. 15 మంది బీసీలను, ఐదుగురు ఎస్టీలను, ముగ్గురు ఎస్సీలను డీసీసీ అధ్యక్షులుగా నియమించారు. ఎస్టీల్లో లంబాడీ సామాజికవర్గానికి చెందిన ముగ్గురు, గోండు సామాజికవర్గానికి చెందిన ఇద్దరు ఉన్నారు. లంబాడీలకు మంత్రివర్గంలో చోటులేదని ఆ వర్గం నుంచి అభిప్రాయం వ్యక్తమవుతున్న నేపథ్యంలో పెద్దపీట వేశారు. ఇద్దరు ముస్లింలకు, ఓ క్రైస్తవ మైనార్టీ నేతకు డీసీసీ పదవి దక్కింది.

**తొలిసారి శాసనసభ్యులు...**

తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన మేడిపల్లి సత్యం (చొప్పదండి)ని కరీంనగర్‌కు, రాజ్‌ఠాకూర్ (రామగుండం)ను పెద్దపల్లికి, వెడ్మ బొజ్జు (ఖానాపూర్)ను నిర్మల్‌కు, చిక్కుడు వంశీకృష్ణ (అచ్చంపేట)ను నాగర్‌కర్నూల్‌కు, బీర్ల అయిలయ్య (ఆలేరు)ను యాదాద్రి భువనగిరి డీసీసీ అధ్యక్షులుగా పార్టీ ఎంపిక చేసింది. క్రిస్టియన్ ఆర్థిక సంస్థ ఛైర్మన్ కె.దీపక్‌జాన్‌ను సికింద్రాబాద్‌కు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డిని వనపర్తి డీసీసీ అధ్యక్షుడిగా నియమించింది.

**ఐదుగురు మహిళలు**

మొత్తం 36 మంది డీసీసీ అధ్యక్షుల్లో ఐదుగురు మహిళలున్నారు. వారు అంక్షారెడ్డి (సిద్దిపేట), ఆత్రం సుగుణ (కుమురంభీం ఆసిఫాబాద్), తోట దేవిప్రసన్న (భద్రాద్రి), లకావత్ ధన్వంతి (జనగామ), భూక్యా ఉమా (మహబూబాబాద్). ప్రస్తుత సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి కుమార్తె అంక్షారెడ్డిని ఆయన స్థానంలో నియమించడం గమనార్హం. నర్సారెడ్డిపై ప్రత్యర్థి వర్గం తీవ్ర ఆరోపణలు చేయడంతో పార్టీ క్రమశిక్షణ కమిటీ విచారణ చేస్తున్న నేపథ్యంలో ఈ మార్పు చేసినట్లు తెలుస్తోంది.

**శ్రేణుల అభిప్రాయాలు సేకరించి...**

డీసీసీ అధ్యక్షుల ఎంపిక నేపథ్యంలో ఏఐసీసీ నియమించిన పరిశీలకులు గత నెలలో క్షేత్రస్థాయిలో పర్యటించి... పార్టీ శ్రేణుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఒక్కో డీసీసీకి సామాజికవర్గాల వారీగా ముగ్గురు నేతల పేర్లతో జాబితాను ఏఐసీసీకి వారు సమర్పించారు. అందులో నుంచి ఒక్కో పేరును అధికారికంగా ప్రకటించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి నిర్మల పేరు ప్రకటిస్తారని ప్రచారం జరిగినా జాబితాలో ఆ స్థానం లేకపోవడం గమనార్హం. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరూ లేకపోవడం, డీసీసీ అధ్యక్ష పదవి భర్తీ కూడా దాంతో ముడిపడి ఉండటంతో ఎవరి పేరూ ప్రకటించలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### భారత్‌లో విదేశీ మతస్తులు చేస్తున్న

## విచ్ఛిన్న కుట్రలను తిప్పి కొట్టాలి

**విహెచ్ పి జిల్లా అధ్యక్షులు అల్లూరి ఫణి మోహన్ రావు**

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(నమస్తే ఉదయం)భారత్ లో విదేశీ మతస్తులు చేస్తున్న విచ్చిన్న కుట్రలను తిప్పి కొట్టాలని విహెచ్ పి జిల్లా అధ్యక్షులు అల్లూరి ఫణి మోహన్ రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విహెచ్పి జిల్లా అధ్యక్షులు అల్లూరి ఫణి మోహన్ రావు అధ్యక్షత వహించారు. గద్వాల జిల్లాలోని వివిధ ప్రఖండల అధ్యక్ష కార్యదర్శులతోపాటు కార్యకారిణి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... నేటి పరిస్థితుల్లో హిందూ సంఘటన హిందూ జాగరణ చాలా అవసరమని చెప్పారు వివిధ దేశాల వారు విదేశీ మతాలవారు భారతదేశాన్ని విచ్ఛిన్నపరచాలని అనేక కుట్రలు నిర్వహిస్తూ అల్లకల్లోలం నెలకొల్పాలని చూస్తున్నారు కావున ఈ దేశం నాది అని అభిమానించే హిందువులందరూ సంఘటితమై హిందూ సమాజంపై జరుగుతున్న కుట్రలు తిప్పికొట్టాలని తెలియజేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న విహెచ్ పి జిల్లా అధ్యక్షులు అల్లూరి ఫణి మోహన్ రావు

## పెండింగ్ పనులకు త్వరితగతిన చర్యలు చేపట్టి పూర్తి చేయిస్తా: ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) నవంబర్ 22 ( నమస్తే ఉదయం ):- త్వరితగతిన చర్యలు చేపట్టి పెండింగ్ పనులను పూర్తి చేయిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం అల్వాల్ సర్కిల్ 134 డివిజన్ లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్యం రెడ్డి నగర్ ఫేస్ 1 , ఫేస్ 2 లో కాలనీ పార్కు లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించామని చెప్పారు. అలాగే భారతి నగర్ లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను కూడా ప్రారంభించామని అన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న మిగతా పనులను కూడా త్వరలోనే



అల్వాల్ 134 డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సతీష్ కుమార్, వెంకట్ రెడ్డి, ఫణి కుమార్, లక్ష్మణ్, గాల్ రెడ్డి, చారితో పాటు ఆంటోనీ , సాయి కిరణ్ , రామకృష్ణ , రేఖ , అను బిఆర్ఎస్ నాయకులు సాజిద్, శరణ్ గిరి, వీణ, నందిని, వీరమని తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**ప్రతీ పని, ప్రతీ పథకానికి మహిళల పేరు మీదనే అమలు....**

**కోటి మంది మహిళలకు ఒకే రకమైన చీరలు.....**

**18ఏళ్ళు నిండిన ప్రతీ మహిళకు చీరలు పంపిణీ చేయాలి.....**

**మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత**

**మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుంది**

**గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను పొలాల్లో దిష్టి బొమ్మలకు కట్టే వారు**

**కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరలను అందిస్తుంది.**


చీరెలను పంపిణీ చేస్తున్న, ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(నమస్తే ఉదయం): మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ....మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 5మండలాలు లింగాల ఘనపూర్, రఘునాథపల్లి, స్టేషన్ ఘనపూర్, జఫర్ గడ్, చిల్పూర్ మండలాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి , జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ పంపులు మరియు ఆగ్రో రంగాలలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... ఎలాంటి కుల మత తారతమ్యం లేకుండా 18ఏళ్ళు నిండిన ప్రతీ మహిళకు చీరలు అందించాలని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చీరలు అందిస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారాతకు, మహిళా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అందులో భాగంగానే ప్రతీ పనిలో, ప్రతీ పథకంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను మహిళల కోసం అమలు చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో, నిర్మాణంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని అన్నారు. పేదలైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. జనగామ జిల్లాలో స్టేషన్ నియోజకవర్గ పరిధిలోని 5మండలాలలో 3మండలాల స్వయం సహాయక సంఘాలకు మాత్రమే ఆర్టీసీ బస్సులు వచ్చాయని, మిగతా రెండు మండలాలకు కూడా వెంటనే ఆర్టీసీ బస్సులు వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ గారిని కోరారు. జనగామ జిల్లాలో మహిళా సంఘాల సభ్యులకు పాడి పశువులను అందించాలని సూచించారు. ప్రతీ ఎస్ హెచ్ జి లో ఒకరికి రెండు బర్లు లేదా నాలుగు ఆవులు ఇవ్వాలని అలాగే మండలానికి ఒక ఆర్టీసీ బస్సు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వనిత టీ స్టాల్స్ తో పాటు పాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో పాటు నాకూ మహిళలు అంటే ప్రత్యేక అభిమానం అని అన్నారు. ఎందుకంటే నాకు 3ఆడపిల్లలు, 6గురు అక్కచెల్లెల్లు ఉన్నారని తెలిపారు. పేదరికాన్ని లెక్కచేయకుండా చదువుకున్నాను కాబట్టే ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని, నేడు రెండు తెలుగు రాష్ట్రాలలో పరిచయం అక్కరలేని పేరు కడియం శ్రీహరి అని పేర్కొన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.

వరంగల్ ఎంపీ డాక్టర్ కకడియం కావ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను పొలాల్లో దిష్టి బొమ్మలకు కట్టే వారాన్నారు. మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈసారి నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. మహిళల సామాజిక%-%ఆర్థిక శక్తివంతత కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకం మహిళల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకువస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం సుసంపన్నమవుతుందని ఎంపీ పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అవసరమైన సదుపాయాలన్నీ అందిస్తున్నదని అన్నారు. మహిళల ఆరోగ్య భద్రత, ఆర్థిక భద్రత, స్వయం ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టితో ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తోందని తెలిపారు.

ఈ చీరల పంపిణీ కేవలం ఒక పథకం మాత్రమే కాదు, మహిళల పట్ల ప్రభుత్వ మనసులోని గౌరవానికి ప్రతీక అని ఎంపీ గారు అన్నారు. ప్రతి ఇంటికి వెలుగు చేరేలా, ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. మహిళలు ఏ రంగంలోనైనా ముందుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం తమతో కలిసి నిలుస్తుందని, మహిళల అభివృద్ధి కోసం ఎలాంటి రాజీపడబోమని ఎంపీ హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధి లో మహిళల పాత్ర గణనీయంగా ఉండాలన్న ఉద్దేశంతో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సంకల్పించారన్నారు.మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు.మహిళలు ఆర్థికంగా బలపడితే వారి కుటుంబాలు ఉన్నత స్థితికి చేరుకుంటాయని.. ప్రతి సంక్షేమ పథకం లో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారన్నా రు.ఇందిరమ్మ ఇళ్ల ను కూడా మహిళల పేరు మీద నే మంజూరు ఇచ్చి మహిళలు తలుచుకుంటే ఆ నిర్మాణాలు ఎంత తొందరగా పూర్తి అవుతాయో.. రాష్ట్ర స్థాయి లో మొదటి స్థానం లో ఉండి జనగాం జిల్లా మహిళ లు నిరూపించారన్నారు.జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వనిత టీ స్టాల్ ను ఏర్పాటు చేశామన్నారు.మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యమే కాకుండా ఆ బస్సు లను కొని వారు వ్యాపార రంగం లో ఎదిగేలా కూడా ప్రభుత్వం సహకారం అందిస్తున్న దన్నారు. అంతే కాకుండా ఎస్ఎచ్జి సభ్యులకు విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యత ను,పెట్రోల్ బంకు ల ఏర్పాటు ఇలా ప్రతీ రంగం లో మహిళ లను భాగస్వామ్యం చేస్తోందన్నారు.ప్రభుత్వం ఇచ్చే ప్రతీ అవకాశన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని...గొప్ప వ్యాపారావేత్త లుగా అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పీఏ సీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలయ్య, డిఆర్ డివో, ఆర్డివో, డిపిఎంలు, ఎపిఎంలు, మహిళా సంఘాల జిల్లా, మండలలాల అధ్యక్షులు, వివోలు, వివోఏలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నోటీసులు సరే...చర్యలేవి?

**ప్రభుత్వ భూమి అంతేనా?**


వెంచర్‌లో సామాజిక అవసరాల కోసం కేటాయించిన భూమి లో షెడ్డు నిర్మించిన దృశ్యం

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్23(నమస్తే ఉదయం) అక్రమణకు గురైన 10% భూమి కబ్జాదారుల నుండి కాపాడల్సిన అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు అర్థమవుతోంది. పదిశాతం భూమిని రాజకీయ నాయకుల అండతో కబ్జాకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారు. తూ తూ మంత్రంగా నోటీసులు ఇచ్చి అక్రమ నిర్మాణం పై కప్పును నామకే వాస్తే తొలగించారు. పూర్తి స్థాయిలో తొలగించేందుకు అధికారులు ముందుకు రాకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తోంది. వివరాలోకి వెళ్తే....గద్వాల మండలం గోనుపాడు శివారులో గల ఓ వెంచర్ లో సామాజిక అవసరాల నిమిత్తం గ్రామ పంచాయతీకి కేటాయించిన పది శాతం భూమిని కొందరు దర్జాగ కబ్జా చేశారు.గద్వాలకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు గోనుపాడు గ్రామ శివారులో గల సర్వేనంబర్ 53/క/1, 53/క/2 లో గల వ్యవసాయ భూమిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంచర్ చేశారు. గ్రామ పంచాయతీకి కేటాయించిన పది శాతం భూమిని ఓ వ్యక్తి కబ్జా చేసుకుని గుడిసె నిర్మాణం చేపట్టాడు. దీనిపై ప్రభుత్వ భూమిని కాపాడాలంటూనమస్తే ఉదయం దిన పత్రికల్లో పలు కథనాలు వచ్చినప్పుడు గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల అధికారులు తాత్కాలిక నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. రోజులు గడుస్తున్న ప్రభుత్వ భూమిని కబ్జా కోరుల నుండి కాపాడేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఆక్ర మణదారులకు భయం లేకుండాపోయింది. ఇప్పటికైన అధికారులు స్పందించి గోనుపాడు గ్రామ శివారులో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకో వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి మహిళకు చీరలు అందజేస్తాం

**ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**


ఇందిరమ్మ చీరలను అందుకున్న మహిళలతో ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్( బిజినేపల్లి), నవంబర్ 23(నమస్తే ఉదయం) ప్రతి మహిళకు ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను అందజేస్తుందని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి అన్నారు. ఆదివారం బిజినపల్లి మండలం యం పి డి ఒ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు. సందర్భంగా డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి మహిళకు నాణ్యమైన చీరలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సియం రేవంత్ రెడ్డి సిరిసిల్లలోని చేనేత కార్మికులతో ప్రత్యేకంగా చీరలను తయారు చేయించారన్నారు .. మహిళా సంఘాలతో పాటు ప్రతి ఇంటి మహిళలకు ఈ చీరలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకున్నట్లు తెలిపారు.మహిళా సంఘాలతో పాటు ప్రతి మహిళకు చీరలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకున్నట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు , మండల్ ప్రెసిడెంట్ మిద్దె రాములు , నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వివక్ష నశించాలి

**బి ఆర్ ఎస్ యువజన నాయకులు గంజిపేట రాజు**

**నియోజకవర్గంలో మండలాల్లో దళితులు లేరా ?**

**లి2024 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి**



గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(నమస్తే ఉదయం)దళితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వివక్ష నశించాలని బి ఆర్ ఎస్ యువజన నాయకులు గంజిపేట రాజు ఆరోపించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో గంజిపేట రాజు మాట్లాడుతూ... గద్వాల జిల్లా కార్యాలయంలోని ఆర్డీవో కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ , ఆర్డీవో ఆధ్వర్యంలో రిజర్వేషన్ ప్రక్రియను తీయడం జరిగిందన్నారు.అయితే గద్వాల నియోజకవర్గంలో ఐదు మండలాలలో 2011 నుండి 2024 లెక్కల ప్రకారం ఎక్కడ కూడ దళితుల ఓటర్లు పెరగలేదా? లేక దళితులే లేరా ? ఈఐదు మండలాల్లో ఏ ఒక్క గ్రామంలో గానీ,మండలంలో గాని దళిత ఓటర్లు జనాభా పెరుగలేదా? లేక లేరా ? ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళులేని కబోధిలా దళితుల పట్ల వివక్ష చూపిస్తుందన్నారు.గద్వాల నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఏ ఒక్క మండలంలో కూడా దళితుల జనాభా స్థానాలలో దళితులకు ఎందుకు ఖరారు చేయలేదన్నారు. దళితుల పట్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వివక్షకు దిగడం సిగ్గుచేటన్నారు.దళితుల పట్ల రాజకీయ కక్ష పూరితమైన కుట్రలో భాగంగానే గద్వాల నియోజకవర్గంలోని 5 మండలాల్లో 2024 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించలేదంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి దళితుల పట్ల ఉన్న వివక్ష ఏంటో ఇట్టే తెలిసిపోతుందన్నారు.ఈ రిజర్వేషన్లు కేవలం కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా అమలుపరచారు.సమాజానికి రాజ్యాంగం అందించేరాజకీయ సమాన హక్కులు,గౌరవాన్ని,దళితులు పొందకుండా నిర్వీర్యం చేసే కుట్రకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపిందన్నారు.తక్షణమే రిజర్వేషన్ ప్రక్రియను నిలుపుదల చేసి మరల ఈ రిజర్వేషన్ సవరణ చేసి దళిత సామాజిక వర్గానికి 2024 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.


అందె శ్రీ కి నివాళులర్పిస్తున్న కవులు కళాకారులు

# తెలంగాణ నిప్పుల వాగై ఉప్పొంగిన డాక్టర్ అందెశ్రీ

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో కలం గళంతో ప్రజల్లో చైతన్యం రగిలించిన తెలంగాణ నిప్పుల వాగై ఉప్పొంగిన లోక కవి డాక్టర్ అందెశ్రీ అని పలువురు కవులు, కళాకారులు అన్నారు.ఆదివారం జనగామ గబ్బెట గోపాల్ రెడ్డి భవన్ లొ తెలంగాణ రచయితల వేదిక జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ అందెశ్రీ సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర కార్యదర్శి జోగు అంజయ్య అధ్యక్షత వహించారు. తొలుత అందెశ్రీకి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పశువుల కాపరి నుండి జీవితాన్ని ప్రారంభించి స్వయంకృషితో కలాన్ని చేతబట్టి గళాన్ని విప్పిన గొప్ప వాగ్గేయకారుడు అందెశ్రీ అని కొనియాడారు. ప్రభుత్వం గుర్తించే స్దాయికి ఎదిగి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అందించిన మహానుభావుడు అందెశ్రీ మరణం సాహితి ప్రపంచానికి తీరని లోటని అన్నారు. అందెశ్రీ మూలాలు జనగామ ప్రాంతం రేబర్తి గ్రామంలో ఉన్నాయని అన్నారు. అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకున్న ఆయన విడిచి వెళ్లిన ఆశయం మనముందు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి సాంబరాజు యాదగిరి, కవులు కళాకారుల ఐక్యవేదిక, జి.వై.గిరి పౌండేషన్ జి.కృష్ణ, జనగామ రచయితల సంఘం నక్క సురేష్, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, అభినందన కల్చరల్ సొసైటీ అయిలా సొమనర్సింహచారి, పోతన సాహిత్య వేదిక మాన్యపు భుజేందర్, కవులు కొలిపాక బాలయ్య, మసురం రాజేంద్రప్రసాద్, వసంత, అంకాల సోమయ్య, కానుగంటి వెంకటేశం, చీటూరు నర్సింహులు, గాదరి సుధాకర్, గూటం రమేష్, చాపల మహేందర్, మామిండ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి గ్రీవెన్స్ రద్దు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(నమస్తే ఉదయం): స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధ ప్రక్రియ, అలాగె దానితో పాటు స్వయం సహాయక సభ్యులకు యూనిఫాం చీరల పంపిణీ కార్యక్రమం లో, వివిధ శాఖల అధికారులు విధి నిర్వహణలో ఉన్నందున. నేటి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి కలెక్టర్ కార్యాలయానికి ఎవ్వరు రావద్దని, వచ్చిన ఎటువంటి పిర్యాదులు స్వీకరించబడదని, కలెక్టర్ కోరారు.


దొడ్డి కొమురయ్య స్థూపం వద్ద మాట్లాపుతున్న రాజా రెడ్డి

# ఎర్ర జెండా ప్రజలకు నిత్యం అండగా ఉంటుంది

**సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు పశ్య పద్మ**

**సిపిఐ పార్టీ వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాలు సందర్భంగా బస్సు జాత**

**కడవెండి లో దొడ్డి కొమురయ్య యాదిలో**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(నమస్తే ఉదయం): సిపిఐ పార్టీ వంద వార్షిక ఉత్సవాల ముగింపు సందర్భంగా, దేవరుప్పుల మండలంలో కడవెండి సీతారాంపురం, కామారెడ్డి గూడెం, దేవరుప్పుల లో బస్సు జాత జరిగింది.ఈ జాతకు సిపిఐ పార్టీ దేవరుప్పుల మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ జాత కు ముఖ్య అతిధిలుగా సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు పశ్య పద్మ, పాల్గొని మాట్లాడుతూ ఎర్ర జెండా ప్రజలకు నిత్యం అండగా ఉ ంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లాఖాద్రి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి డీజి నరేందర్ ప్రసాద్, జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, రాష్ట్ర సమితి సభ్యులు పాతూరి సుగుణమ్మ, రైతు సంఘం జిల్లా నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు బెజగం ఎల్లయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు గాదెపాక ఆగయ్య, ఎడ్ల సోమనారాయణ, మోత్కుపల్లి సుజిత్ ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు, మామిడాల ప్రశాంత్, ఏఐవైఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఉన్నత స్థానంలో నిలపడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి శ్రీధర్ బాబు



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 22(నమస్తే ఉదయం) మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర ఐటిచ, పరిశ్రమల శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో రాష్ట్ర ఐటీశ పరిశ్రమల శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం. ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని ప్రజాప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108 వ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని దాదాపు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీకి శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా "మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి" ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పేరిట చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని, మహిళా సంఘాల సభ్యులకు, అలాగే 18 ఏళ్లు నిండిన ఆడపడుచులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరలు, పట్టణాల్లో 35 లక్షల చీరల చొప్పున మొత్తం దాదాపు కోటి చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు. గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు. మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, సన్న బియ్యం పంపిణీ, తదితర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదిగాలని మహిళలు అన్ని రంగాలలో ముందుండాలనే ఉద్దేశంతో సోలార్ పవర్ ప్లాంట్ లు, ఆర్టీసీ బస్సుల కేటాయింపు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ లో భాగస్వామ్యం చేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించి రాష్ట్ర ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు కార్యక్రమానికి హాజరైన వారితో కలిసి జిల్లాలోని మహిళా సమాఖ్య సంఘాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల లాంఛనంగా పంపిణీ చేశారు. జీవన్ జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సంఘానికి 6 వందల 34 కోట్ల 68 లక్షల చెక్కును మంత్రి ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ఆర్ అండ్ బి ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, సంబంధిత అధికారులు, జిల్లాకు చెందిన డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హిందీ భాషాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న డాక్టర్ అభశర్మను సన్మానించిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

బుద్వేల్ నవంబరు 23 (నమస్తే ఉదయం) : హిందీ బాషాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నం దుకు గాను అత్తాపూర్ కు చెందిన డాక్టర్ అభ శర్మను దేవనగరి ఉథ్థాన్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా సన్మాణం చేశారు. ఖైరతాబాద్ లో గల దక్షిణ భారత హింది ప్రచార సభ కార్యాలయంలో ఈ సన్మాణ కార్యక్రమం జరిగింది. దేవ నగరి ఉథ్థాన్ పౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సునీల్ దూబే అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 51 పాఠశాలలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హిందీ లో 100కు





డాక్టర్ అభ శర్మ కు అవార్డు అందచేస్తున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

100శాతం మార్కులు సాదించిన విద్యార్థులను, హిందీ బాషాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అవార్డులతో సన్మానించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హిందీ బాషాభివృద్ధి కోసం పాటు పడుతున్న వారినందరిని అభినందించారు. కార్యక్రమంలో దక్షిన భారత హిందీ ప్రచార సభ కు చెందిన డాక్టర్ రాధాక్రిష్టన్, బీజేపీ నాయకులు ఎస్ మల్లారెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు లక్ష్మీ ప్రకాశన్ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ లో హిందీ ప్రచార కో ఆర్డినేటర్ గా డాక్టర్ అభ శర్మ :**

దేవనగరి ఉత్థాన్ పౌండేషన్ తరవున తెలంగాణ రాష్ట్ర హిందీ ప్రచార కో ఆర్డినేటర్ గా అత్తాపూర్ కు చెందిన హిందీ పండిట్ డాక్టర్ అభ శర్మ ను నియమించారు. పంజాబ్ కు చంద్ శర్మ, మహారాష్ట్ర కు ప్రదీప్ కళాస్కర్. కర్ణాటక కు డాక్టర్ ఎపిఎస్ ప్రవీణ్, ఆంధ్రప్రదేశ్ కు లక్ష్మీ లను హిందీ కో ఆర్డినేటర్లుగా నియమించారు.

# మానవసేవే మాధవసేవ అని నమ్మిన మహానుభావుడు సాయిబాబా

**శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ**

శేరిలింగంపల్లి :నవంబర్ 23, (నమస్తే ఉదయం) మియాపూర్ ప్రశాంత్ నగర్ లోని భగవాన్ సత్య సాయి మందిర ప్రాంగణంలో సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జరిగిన మహా నారాయణ సేవ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సాయిబాబా సేవలను గుర్తుచేసుకుని భక్తులతో పంచుకున్నారు. మానవ రూపంలో దేవుడు సాయిబాబాని శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడం గొప్ప ఆనందంగా భావిస్తాను అన్నారు. మానవ సేవ మాధవ సేవని బోధించడమే కాకుండా సంపూర్ణంగా నమ్మి విశ్వసించిన మహోన్నత వ్యక్తి బాబా అని చెప్పారు. వారు అనుసరించిన విధానాలను ప్రజలకు చేరవేయడానికి మన వంతు బాధ్యతగా కృషి చేయాలని చెప్పారు. సత్య సాయిబాబా మన మధ్యన లేకపోయినా వారిచ్చిన స్ఫూర్తి భావన నిర్వాహకుల అందరిలో కనిపిస్తోందన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలు కూడా చేయలేని సేవ కార్యక్రమాలను బాబా ట్రస్టు ద్వారా చేసి చూపించారని కొనియాడారు. అందరికి విద్యా అందించాని ప్రభుత్వాలతో



మియాపూర్ జరిగిన సత్య సాయి శత జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ శ్రీకాంత్ ఇతర నాయకులు.

పోటీ పడి కేజీ టు పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని వివరించారు. విద్య వైద్య తాగునీటి సౌకర్యం కల్పించడంలో ఎంతో కృషి చేశారని జీవితంలో చివరి దశలో మరణం తప్ప వేరే మార్గం లేదని అనుకున్న దశలో ఎంతో మందిని బతికించి దేవుడిగా బాబా కొలువబడుతున్నారని తెలియచేశారు. ఈకార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యులు నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్, మాధవరం గోపాల్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో మద్యం సేవించి వాహనం నడుపుతున్న 424 మందిపై కేసులు నమోదు

శేరిలింగంపల్లి: నవంబర్ 23, (నమస్తే ఉదయం) సైబరాబాద్ పోలీస్ కమిషన రేట్ పరిధిలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు., వారం రోజుల పాటు నిర్వహించిన డ్రైవ్‌లో మొత్తం 424 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 300 మంది ద్విచక్ర వాహనదారులు 18 మంది ఆటో డ్రైవర్లు, 99 కార్లు నడుపుతున్న వారు, ఏడుగురు భారీ వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే బీఎన్ఎస్ 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు జరిమానా విధించే అవకాశం ఉందని వివరించారు. మద్యం సేవించి వాహనం మడపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.



బస్సు డ్రైవర్ కి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు



# జన సంద్రమైన నందిన్నె

**పోలీస్ పహారాలో ముగిసిన మాజీ సర్పంచ్ చిన్న భీమరాయుడు అంత్యక్రియలు**

**గ్రామంలో పోలీస్ పికెటింగ్**

కేటిదొడ్డి, నవంబర్22 ( నమస్తే ఉదయం) నందిన్నె గ్రామం మాజీ సర్పంచ్ చిన్నభీమరాయుడు అంత్యక్రియలు ఆయన స్వగ్రామంలో పోలీసు పహారాలో ఆదివారం నిర్వహించారు. కడసారి చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు. చిన్న భీమరాయుడు మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. శుక్రవారం సాయంత్రం ధరూర్ మండలం జాంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నందిన్నె మాజీ సర్పంచ్ మృతి చెందిన విషయం తెలిసిందే. గ్రామానికి చెందిన కొందరు బొలేరో వాహనంతో మృతుని గుద్ది చంపేశారంటూ కుటుంబ సభ్యులు, బంధువుల ఆరోపణల నేపథ్యంలో శనివారం గ్రామంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పికెట్‌లు ఏర్పాటుచేసి పరిస్థితిని సమీక్షించి పరిస్థితిని అదుపులోకి తీసుకవచ్చారు. ఆదివారం అంత్యక్రియలు ముగిసిన నేపథ్యంలో వారం రోజుల పాటు పోలీస్ ఫికెట్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# జలమండలి కాటేదాన్ సెక్షన్ పరిధిలో రూ. 3.29 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు మంజూరు ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, నవంబరు 23 (నమస్తే ఉదయం) : మైలారేవుపల్లి డివిజన్ కాటేదాన్ జలమండలి సెక్షన్ పరిధిలోకి వచ్చే బస్తీలు, కాలనీలలో రూ.3.29 కోట్ల రూపాయలతో డ్రైనేజీ పైపులైన్లతో పాటు మంచినీటి సరఫరా పైపులైన్ పనులను చేపట్టడానికి నిధులు మంజూరైనాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలిపారు. ఆ నిధులతో టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఆదివారం మైలార్దేవుపల్లిలోని తన నివాసంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ పనులు జరుగడం వల్ల ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు అందుతాయన్నారు. లక్ష్మీగూడ హౌసిం గ్ బోర్డు కాలనీలో రూ.62 లక్షలతో డ్రైనేజీ పైపు లైన్ పనులను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ వెల్లడించారు. అదే ప్రాంతంలోని బ్లాక్ నెంబర్ 9 పరిసర వీధులలో రూ.18.50 లక్షలతో డ్రైనేజీ పైపులైన్ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కాటేదాన్ స్వప్న ధియోటర్ నుంచి బీజేపీ కార్పొరేటర్ ఆఫీసు మీదుగా గణేశనగర్ పాత కర్నూల్ రోడ్డు వరకు రూ.14. 50లక్షలతో డ్రైనేజీ పైపు లైన్ పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. దుర్గా వెంచర్ లోని అయ్యప్ప టెంపుల్ లో రూ.184.00 లక్షల వ్యయంతో మంచినీటి సరఫరా పైపు లైన్ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పని వల్ల చాలా వీధులకు మంచినీటి సరఫరా అందించబడుతుందన్నారు. టీఎన్ ఓస్ కాలనీ బాప్టిస్ట్ చర్చి మార్గంలో రూ. 24.50లక్షలతో, పద్మశాలిపురం శివాలయం దేవాలయం వద్ద రూ.5.50లక్షలతో మంచినీటి పైపు లైన్ పనులు, న్యూ బృందావన్ కాలనీ శ్రీ వైష్ణవి హై స్కూల్ వద్ద రూ.14.20 లక్షలతో మంచినీటి పైపులైన్ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. వాంబే కాలనీలో రూ.6.20లక్షలతో మంచినీటి పైపులైన్ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పనులన్నింటిని నాణ్యతగా చేయాలని అదికారులను కోరారు. పనులు పూర్తయితే కాటేదాన్ జలమండలి సెక్షన్ పరిధిలో చాలా వరకు సమస్యలు పరిష్కరాం అవుతాయని ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలిపారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733